




# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఫిబ్రవరి 8, 2026 | సంపుటి : 2 | సంచిక : 123 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

### మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే




2 లో

» అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
» వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
» కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
» దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
» బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
» వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 7 :**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు.






2 లో

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

» కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన » ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

**కౌలాలంపూర్,ఫిబ్రవరి 7**
మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ



సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు.

మిగతాద్ది 2 లో

## క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

- ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు
- ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్
- శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఫిబ్రవరి 7 :**
అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు.



2లో..



## హుస్నాబాద్ అభివృద్ధి పక్కా ప్రణాళిక

### మున్సిపల్ ప్రచారంలో మంత్రి పొన్నం

**సిద్దిపేట,ఫిబ్రవరి7 :**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ..

2లో..




2లో..

## హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

» దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
» మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి 7 :**
హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

## కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

### - గజ్వేల్ ప్రచారంలో మాజీమంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,ఫిబ్రవరి7 :**
రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు.



## హైడ్రా కమిషనర్ ఫోన్ ఇన్ .. ప్రజల నుంచి ఫిర్యాదుల వెల్లువ

**హైదరాబాద్:**
ప్రభుత్వ స్థలాలు, నీటి వనరుల పరిరక్షణ కోసం హైడ్రా పరిధిని ఔటర్ రింగురోడ్డు బయట కూడా విస్తరించాలని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. హైడ్రా కార్యాలయంలో తొలిసారి నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి గంట వ్యవధిలో 36 మంది ఫోన్ చేసి భూ ఆక్రమణలు, నీటి వనరులు కలుషితమవుతున్న తీరును వివరించారు.



2లో

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### - బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు

**రాయపూర్,ఫిబ్రవరి 7 :**
మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

» అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు
» విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి
» మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల

**సిద్దిపేట,ఫిబ్రవరి 7 :**
పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు.

మిగతాది 2లో

## బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిస్తే ఏం వస్తుంది?: ఈటల

- బీఆర్ఎస్‌కు ఓట్లు.. అభివృద్ధి జీరో
- బీఆర్ఎస్ గెలుపు.. ప్రజలకు నష్టమే
- బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఏమొస్తుంది?: ఈటల ప్రశ్న
- అధికారంలేని పార్టీలకు ఓటెందుకు?



**హైదరాబాద్:**
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ నేతలను గెలిపిస్తే ఏం ప్రయోజనమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

మొదటిపేజీ తరువాయి

పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు_న్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

మొదటిపేజీ తరువాయి

నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం పాల ధరలు, జీఎస్టీలు పెంచింది తప్ప.. చేసిందేమీలేదని విమర్శించారు.ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## హుస్నాబాద్ అభివృద్ధి పక్కా ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి

తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపితే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలియని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'నేను శాసనసభ్యుడిని.. నన్ను రారా, పోరా అంటున్నారు.. బిడ్డా! పొలిమేర కూడా దాటనివ్వను' అని పొన్నం హెచ్చరించారు. హుస్నాబాద్ అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రత్యర్థులకు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. సిద్దిపేట, వరంగల్‌ను మించి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పదేళ్ల క్రితం తమ హయాంలోనే శాతవాహన యూనివర్సిటీ వచ్చిందని.. మళ్లీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంజినీరింగ్, లా కాలేజీలు వచ్చాయని పేర్కొన్నారు. హుస్నాబాద్‌కు కరీంనగర్‌తో తల్లి పేగు సంబంధం ఉందని, దానిని బలవంతంగా సిద్దిపేటలో కలిపారని విమర్శించారు. నాడు సీఎం.. పీసీసీ హోదాలో హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్‌లో కలుపుతామని చెప్పారని, ఆ బాధ్యత తనదేనని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారని, కుర్చీలు వేసుకుని ఆ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఏడాది క్రితం హుస్నాబాద్‌కు వచ్చినవారు ఇప్పుడు చూస్తే 'ఇది మా హుస్నాబాదేనా' అనేలా మార్పు తెచ్చామని మంత్రి చెప్పారు. హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.

## హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి

దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

ఞాగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

మొదటిపేజీ తరువాయి

కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళినని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

## క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్‌పేయ్ హయాంలో హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి

జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-డర్గ÷క్స్ వైర్లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## హైడ్రా కమిషనర్ ఫోన్ ఇన్ .. ప్రజల నుంచి ఫిర్యాదుల వెల్లువ

మొదటిపేజీ తరువాయి

భూ ఆక్రమణదారులను ఉపేక్షించవద్దని హైడ్రాను కోరారు.

తమ ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో మురుగు చేరుతోందని, దుర్గంధభరిత వాతావరణంలో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి నడక దారి లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిలాపూర్‌లో రహదారులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రగతినగర్ వద్ద ఓ పార్కులో ఆలయం నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, నాగిరెడ్డి కుంటలోకి మురుగు చేరకుండా చేపట్టిన డైవర్షన్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని, మాదాపూర్‌లోని సున్నం చెరువు వద్ద పేరుకు వంద అడుగుల రహదారి ఉన్నా.. మొత్తం నీటి ట్యాంకర్లతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి.

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా కమిషనర్.. వారం వ్యవధిలో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడత 6 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే 14 చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిస్తే ఏం వస్తుంది?: ఈటల

మొదటిపేజీ తరువాయి

మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటిల్లో అభివృద్ధి మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అవుతుంది. కరోనా వచ్చినప్పుడు పేదలకు ఉపాధి లేకపోతే 80 కోట్ల మందికి అన్నం పెట్టింది నరేంద్ర మోదీ. కరోనా కాలంలో వాక్సిన్ తయారు చేయించి ప్రజల ప్రాణాలు కాపాడింది మోదీ. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి జరుగుతుంది. తెలంగాణలో 2.5 లక్షల ఇళ్లు మంజూరైతే కేసీఆర్ కనీసం లక్షా70 వేల ఇళ్లు కట్టలేకపోయాడు. మోదీని తిట్టిన కేసీఆర్ ప్రభుత్వం ఖతమైంది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే అంటున్నారు. వాళ్ల పరిస్థితి కూడా అదే అవుతుంది.

నాకు తక్కువ టైంలో ఎక్కువ ఓట్లతో ఆశీర్వదించింది గజ్వేల్ ప్రజలే. నామినేషన్ వేసిన సమయంలో 5000 మంది వస్తారనుకుంటే 25వేల మంది వచ్చారు. ఎన్నికల్లో గెలిచింది కేసీఆర్ అయితే నైతికంగా గెలిచింది గజ్వేల్ ప్రజలు. గజ్వేల్‌కు కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నా.. అభివృద్ధి మాత్రం జరగలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోలేని బీఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపిస్తే ఏం అభివృద్ధి జరుగుతుంది?. తనను కోసినా 5 పైసల బిళ్ళ లేదు. నేను రైతు బంధు ఇవ్వను అని రేవంత్ అంటున్నాడు. ఇలాంటి వాళ్లకు ఓట్లు వేస్తే అభివృద్ధి ఎలా అవుతుంది? అంటూ వ్యాఖ్యలు చేశారు.

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారతం

**- వికసిత్ భారత్ బడ్జెట్ 2026 ముఖాముఖిలో కేంద్ర మంత్రి**

భారతదేశాన్ని 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర బ్జడెట్ 2026 రూపొందించబడిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శనివారం ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన 'వికసిత్ భారత్ బడ్జెట్ 2026' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో బడ్జెట్ విశేషాలను, ఏపీ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటమ్ టెక్నాలజీస్ హబ్' అమరావతిలో ఏర్పాటు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర సాంకేతిక ముఖచిత్రాన్ని మార్చివేయడమే కాకుండా, భవిష్యత్ పరిశోధనలకు వేదికగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్లో మూడు కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర మంత్రి వివరించారు.. వీటిలో దేశీయ ఉత్పత్తి ముఖ్యమైనదన్నారు. అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం కోసం దేశీయంగా వస్తువుల తయారీని ప్రోత్సహించడం. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' నినాదంతో సమాజంలోని ప్రతి వ్యక్తిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు.

భారతదేశాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే క్రమంలో కేంద్రం భారీ అడుగులు వేస్తోందని ఇరువురు నేతలు తెలిపారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్ హబ్‌ల నిర్మాణం కోసం రూ.40,000 కోట్లను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో సౌత్ కొరియన్ కంపెనీలు ఇప్పటికే రూ.749 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం శుభపరిణామమని కేంద్రమంత్రి అన్నారు. 'వికసిత భారత్' కల సాకారం కావాలంటే 'వికసిత ఆంధ్రప్రదేశ్' నిర్మాణం కూడా అంతే ముఖ్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 8, 2026

# ఒత్తిడి పెరిగితే గుండెకు ముప్పు

## » యోగా, ధ్యానంతో రక్షణ



**గజెల్లి రాజేంద్రప్రసాద్, సోషల్ అనలిస్ట్**
నేటి జీవితంలో పని ఒత్తిడి, కుటుంబ బాధ్యతలు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. ఈ ఒత్తిడి వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి గుండె జబ్బుల ప్రమాదం పొంచి ఉంది. ఒత్తిడికి, కొలెస్ట్రాల్‌కు లింక్ ఉంది. విపరీతమైన ఒత్తిడి వల్ల కార్టిసాల్, అడ్రినాలిన్ హార్మోన్లు విడుదలై ట్రైగ్లిజరైడ్లు పెరుగుతాయి. యోగా, ధ్యానం చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, కొలెస్ట్రాల్ అదుపులోకి వస్తుంది. ధ్యానం వల్ల నాడీ వ్యవస్థ ప్రశాంతంగా మారి, రక్తపోటు, గుండె స్పందన రేటు నియంత్రణలో ఉంటాయి. సమతుల్య జీవనశైలి, పీచు పదార్థాలున్న ఆహారం, సరైన నిద్ర గుండె ఆరోగ్యానికి అవసరం.

## మహిళా ఫిజియోథెరపీస్ట్ సూసైడ్ కలకలం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్‌లోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా ఫిజియోథెరపిస్ట్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. కుత్బుల్లాపూర్ సాయిబాబా నగర్?లో నివాసముండే బత్తిని అనిత (29), మల్లారెడ్డి హాస్పిటల్?లో ఫిజియోథెరపి డాక్టర్?గా పనిచేస్తున్నారు. శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్?కు ఉరి వేసుకుని ఆమె ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో కోనాయిపల్లి యువకుడు మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జాతీయ రహదారిపై డబిల్ పూర్ కూడలి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోనాయిపల్లి గ్రామానికి చెందిన గుంటి నవీన్ అనే యువకుడు దుర్మరణం చెందాడు.ప్రైవేటు ఉద్యోగి అయిన నవీన్, బంధువుల అంత్యక్రియలకు బైక్‌పై వెళ్లి వస్తుండగా, మైకోకంపెనీ ఎదురుగా గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలవడంతో నవీన్ అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# తీన్మార్ మల్లన్న ప్రచారం

## » సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న శుక్రవారం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని ఆయన ఆరోపించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ఆకుల హనుమాన్లు, జోరిగే రజిత, ఏషాల సుశీల తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో

# » గబ్బర్‌సింగ్' టీం సందడి






**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో ప్రచారం ఊపందుకుంది. శనివారం జనసేన అభ్యర్థుల తరఫున నిర్వహించిన ర్యాలీలో 'గబ్బర్‌సింగ్' సినిమా టీం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నటుల సందడితో కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. 12 వార్డుల్లో జనసేన అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది.

# మేడ్చల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు

## మద్యం దుకాణాల మూసివేతకు ఆదేశాలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లాలో 2026 మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మూడుచింతలపల్లి, అలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ జరగనుంది.ఎన్నికల ప్రశాంత వాతావరణం కోసం, పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి ఎన్నికలు ముగిసే వరకు మద్యం, కల్లు దుకాణాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు జారీ చేశారు ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఆయన సూచించారు.

# కోరుట్ల మెట్టుపల్లి లో మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణ

**- జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పర్యటన**







**కోరుట్ల మెట్టుపల్లి కరపత్రం ప్రతినిధులు**
మెట్టుపల్లిలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెట్టుపల్లి మున్సిపల్ పరిధిలో బ్యాలెట్ పేపర్ల వెరిఫికేషన్ ను జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ శనివారం పర్యవేక్షించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని ఆయన సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, సంఖ్య, నాణ్యతను ఆయన జాగ్రత్తగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.
కోరుట్లలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, కోరుట్ల మున్సిపల్‌లో పోలింగ్ మెటీరియల్‌ను జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు పంపించాల్సిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్లు వంటి సామగ్రిని ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎన్నికల అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఎన్నికల సన్నద్ధతను పర్యవేక్షించడం ఈ తనిఖీలో ప్రధాన ఉద్దేశ్యం.

# నర్సాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నుండి 14వ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న

- **దుర్గప్పగారి సరళ ఆంజనేయులును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న**
- **మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి**
- **వెల్దుర్తి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి**



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఫిబ్రవరి 7**
మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలో 14 వ వార్డు నుండీ పోటీచేస్తున్న దుర్గాప్పగారి సరళ ఆంజనేయులుగారి విజయం కోసం జిల్లా సీనియర్ నాయకులు హనుమన్నగారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండలమాజీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి అందుగుల పల్లి సర్పంచ్ యాదుల్ కిష్టగౌడ్ దుర్గ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రచారం నీవహించారు ఈ సందర్భంగా జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వలనే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు ఆలస్యంగా నిర్వహించడం జరిగిందని 10 సంవత్సరాల పాలనలో చేయలేని పనులు తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో ఎదురులేని విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఉన్నారని ప్రతిపక్ష నాయకులు 10 సంవత్సరాల పరిపాలనను పందికొక్కులగా పరిపాలన సాగించడమేకాకుండా ఇది నా సొత్తు అది నీ సొత్తుఅంటూ తెలంగాణ రాష్ట్రంలో భూ కబ్జాలు చేయడమే కాకుండా ఎన్నో అక్రమ దందాలను నిర్వహించుకుంటూ పరిపాలన సాధించారే తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని సంక్షోపంతో చేయలేని వారి పరిపాలన అని వారు మనిపడ్డారుమూడు సంవత్సరాల నుండి ఎంతో తెలంగాణ రాష్ట్ర ని అభివృద్ధి చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేసుకుంటూ వారు పొద్దు గడపడమే తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో ఏమి చేస్తున్నామని ఆలోచన లేకుండా వారి మతి గతులు స్థితులు తప్పుతున్నాయి వారు అధికారంలో ఉన్నప్పుడే ఏమి చేయలేని పరిస్థితులు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేరుస్తున్నారనే అసూయతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోనిఆరోపణలు చేస్తున్నారనేతప్ప వారు చేసింది ఏమీ లేదనిజరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి వారి పార్టీ నుండి నిలబడిన అభ్యర్థులను గెలిపించుకోవాలనే ఉద్దేశంతోనే ప్రచారాలను నిర్వహిస్తున్నారనిమున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి నిలబడిన ప్రతి ఒక్క కౌన్సిలర్ అభ్యర్థి గెలపొందడం తధ్యమని ఆయన జోష్యం చెప్పారు నర్సాపూర్ మున్సిపాలిటీ 14వ వార్డు నుండి పోటీ చేస్తున్న దుర్గాప్ప గారి సరళ ఆంజనేయులు గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందని ప్రతి ఇంటి గడపకు వెళితే ఎంతో బ్రహ్మరథంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలే చెపుతున్నారని గత పది సంవత్సరాల పరిపాలన లో ఎటువంటి అభివృద్ధి చెందలేదని ప్రజలే వారికి తెలియజేస్తున్నారని మునుముందు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లి ప్రయత్నంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని వారు తెలియజేశారు నర్సాపూర్ మున్సిపాలిటీ 14వ వాడు నుండి కౌన్సిలర్ గా నిలబడిన దుర్గప్ప గారి సరళ ఆంజనేయులు గెలుపు ఖాయమని వారు తెలియజేశారు

# సీతంపేట--మొట్లపల్లి గ్రామ శివారులో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**- రైతుల కరెంట్ మోటర్లే లక్ష్యంగా వరుస దొంగతనాలు**
**- భయాందోళనలో రైతులు**
**- ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 7**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని సీతంపేట--మొట్లపల్లి గ్రామాల శివారులో నిన్న అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు రెచ్చిపోయారు. నిశ్శబ్దాన్ని అవకాశంగా మలుచుకున్న దొంగలు వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన రైతుల కరెంట్ మోటర్లను లక్ష్యంగా చేసుకుని వరుసగా దొంగతనాలకు పాల్పడ్డారు. రాత్రి పూట ఎవరూ లేని సమయాన్ని ఎంచుకుని పక్కా ప్లాన్‌తో మోటర్లను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది.పంటలకు నీరు అందించేందుకు కీలకమైన మోటర్లు దొంగతనానికి గురికావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు ఈ ఘటన మరింత ఆర్థిక భారం మోపిందని వాపోతున్నారు.ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు మోటర్లు కనిపించకపోవడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. పలు పొలాల్లో మోటర్లు కనిపించకపోవడంతో విషయం గ్రామమంతా వ్యాపించి తీవ్ర కలకలం రేగింది. వెంటనే బాధిత రైతులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.రైతుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం. క్రాంతి కుమార్ గారు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. దొంగతనం జరిగిన ప్రాంతాలను పరిశీలించి సంబంధిత ఆధారాలు సేకరించారు. అనంతరం కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అధికారికంగా దర్యాప్తు ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ,దొంగల ఆచూకీ గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని,సమీప గ్రామాలు, ప్రధాన రహదారులపై నిఘా పెంచినట్లు తెలిపారు.అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ, గతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన నిందితులపై దృష్టి సారించినట్లు వెల్లడించారు.ఇటీవల గ్రామ శివారుల్లో దొంగతనాలు పెరుగుతుండటంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు."పొలాల్లో కాపలా కాయలేక, ఇంట్లో నిద్రపోలేక ఇబ్బంది పడుతున్నాం" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో పోలీస్ పహారా పెంచాలని, దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.పోలీసులు మాత్రం దొంగలను త్వరలోనే పట్టుకుని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. ఈ ఘటనతో సీతంపేట--మొట్లపల్లి గ్రామాల శివారులో భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ఆధ్వర్యంలో సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు మెగా శిక్షణ కార్యక్రమం

**- రెండో దశ సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి : ఎన్నికల అధికారులు**
**- జమ్మికుంటలో ఎన్నికల అధికారుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహణ**



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 7**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న రెండో దశ సాధారణ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా, నిబంధనల ప్రకారం, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే లక్ష్యంతో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్,జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి,జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ హాజరై అధికారులకు ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా తప్పనిసరిగా అమలవ్వాలని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు ఉదయం నుంచి పోలింగ్ ముగిసే వరకూ ప్రతి క్షణం అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రత్యేకంగా ఈ శిక్షణలోపోలింగ్ కేంద్రాల ఏర్పాటుపోలింగ్ సిబ్బంది విధులు, బాధ్యతలు ఓటింగ్ యంత్రాల (ఇ వి ఎం, వి వి పి ఏ టీ) నిర్వహణ మాక్ పోలింగ్ విధానం ఓటింగ్ సమయంలో తలెత్తే సమస్యలకు పరిష్కార మార్గాలు ఓటర్లకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు వృద్ధులు, దివ్యాంగులు, మహిళా ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు ఎన్నికల వ్యయ నియంత్రణ నిబంధనలు కోడ్ ఆఫ్ కండక్ట్ కఠినంగా అమలు వంటి అంశాలపై సవివరంగా వివరించారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, ప్రిసైడింగ్ అధికారులే ఎన్నికల విజయానికి మూలస్తంభాలని, వారి బాధ్యతాయుతమైన పని వల్లే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలు మున్సిపాలిటీ తరఫున కల్పిస్తామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా మున్సిపల్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, రెండో దశ సాధారణ ఎన్నికలు జిల్లాకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనవని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంతంగా జరగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఖర్చులు, ప్రలోభాలకు అవకాశం ఇవ్వకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, రఫీ,తో పాటు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, ఇతర మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ శిక్షణతో అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహనతో పాటు బాధ్యతాభావం మరింత పెరిగిందని పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు. జమ్మికుంట మున్సిపాలిటీలో జరగనున్న రెండో దశ సాధారణ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా జరగనున్నాయనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

కరపత్రం తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 8, 2026

# 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలి



**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 7:**
ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్టిపిసి కార్మిక సంఘాల ఐక్య కూటమి(జేఏసీ) పిలుపునిచ్చారు. ఎన్టిపిసి కృష్ణ నగర్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. పరిశ్రమల భద్రత, వృత్తి పరమైన సమస్యలు, కార్మికుల సంక్షేమంపై తీసుకువచ్చిన 44 చట్టాలను.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 4 కోడ్లుగా మార్చిందని వివరించారు. ఈ కొత్తగా తీసుకువచ్చిన 4 కోడ్ల ను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇది కార్మికుల సంక్షేమం కాకుండా పరిశ్రమల యజమాన్యాల సంక్షేమం కోసమే ప్రవేశపెడుతున్నారని తెలిపారు. పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా ఉన్న చట్టాలు కార్మికుల, కార్మిక సంఘాల ను నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని వివరించారు. ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు ఈనెల 12న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వివరించారు. విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు సిహెచ్.ఉపేందర్, చిలుక శంకర్, భూమల్ల చందర్, గీట్ల లక్ష్మారెడ్డి, పిఎన్.భూషణం, కడారి సునీల్, భూమయ్య, జి.సత్యనారాయణ, సత్యం, జమీల్, రాజయ్య, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 29వ డివిజన్ లో సింహానికి విశేష స్పందన






**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 07:**
రామగుండం కార్పొరేషన్ 29వ డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న ఏఐఎఫ్బీ కార్పొరేటర్ అభ్యర్థి పల్లికొండ పూజా రాజేష్ గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. పల్లికొండ పూజా రాజేష్ ప్రజల సమస్యలు గుర్తెగిన వ్యక్తిగా, ప్రజల సాధక బాధకాలు తెలిసిన సామాన్యునిగా రేపటి మన డివిజన్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా శ్రమిస్తానన్నారు. డివిజన్లో కలియ తిరుగుతూ ప్రజలంతా నీ వెంటే అని మద్దతు ఇస్తున్నారని, గెలుపు అవకాశాలు సింహం గుర్తుకే ఉన్నాయని, పదవి ఉన్నంతవరకు కాదు.. ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని ప్రజలతో మమేకమై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.


# 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలి

**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 7:**
ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్టిపిసి కార్మిక సంఘాల ఐక్య కూటమి(జేఏసీ) పిలుపునిచ్చారు. ఎన్టిపిసి కృష్ణ నగర్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. పరిశ్రమల భద్రత, వృత్తి పరమైన సమస్యలు, కార్మికుల సంక్షేమంపై తీసుకువచ్చిన 44 చట్టాలను.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 4 కోడ్లుగా మార్చిందని వివరించారు. ఈ కొత్తగా తీసుకువచ్చిన 4 కోడ్ల ను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇది కార్మికుల సంక్షేమం కాకుండా పరిశ్రమల యజమాన్యాల సంక్షేమం కోసమే ప్రవేశపెడుతున్నారని తెలిపారు. పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా ఉన్న చట్టాలు కార్మికుల, కార్మిక సంఘాల ను నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని వివరించారు. ఎన్టిపిసి ఒప్పంద కార్మికులు ఈనెల 12న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వివరించారు. విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు సిహెచ్.ఉపేందర్, చిలుక శంకర్, భూమల్ల చందర్, గీట్ల లక్ష్మారెడ్డి, పిఎన్.భూషణం, కడారి సునీల్, భూమయ్య, జి.సత్యనారాయణ, సత్యం, జమీల్, రాజయ్య, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే

విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విచ్చలవిడిగా... విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# ప్రచారంలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న 9వ వార్డు బీజేపీ అభ్యర్థి పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్)

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట :పిబ్రవరి 7**
జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 9వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో వేగం పెంచుతూ దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా వింటూ, తాను కౌన్సిలర్‌గా గెలిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం, పేదల గృహ సమస్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచుతూ విశ్వాసం కలిగిస్తున్నారు.
ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో



ప్రత్యేకంగా సమావేశమవుతూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, స్వచ్ఛమైన వాతావరణం కోసం బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జమ్మికుంట పట్టణానికి మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు.
పొనగంటి రవీందర్ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం, బీజేపీ జెండాలు ఎగరవేయడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా పి.జె.ఆర్ యొక్క అందుబాటు స్వభావం, సేవాభావం ప్రజలను ఆకర్షిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
ఈ సందర్భంగా పొనగంటి రవీందర్ మాట్లాడుతూ, “9వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడతాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను” అని ధీమా వ్యక్తం చేశారు.
మొత్తానికి జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలు ఎస్ జి టి ఉపాధ్యాయ పోస్టుల రద్దును విరమించాలి

- » జీవో 25ని సవరించాలి సమస్యల పైన తెలంగాణ
- » రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుని కలిసిన
- » సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి వెల్దుర్తి మాసాయిపేట, ఫిబ్రవరి 7**
జీవో25 ద్వారా రేషనలైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టుటకు ముందు జీవో25 ను సవరించి విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తిని తగ్గించిన తరువాతనే రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టాలిఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులన్నీ ని క్లియర్ చేయాలి



సిపిఎస్ఉద్యోగుల విషయంలో డిఏ ఎరియర్స్ ఇన్స్టాల్మెంట్స్ ని విడుదల చేయాలి
రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ ని ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి పండితే వ్యాయామం ఉపాధ్యాయ పోస్టుల ఉన్నతీకరణలో జీవోలను సవరిస్తూ మళ్ళీ ఎస్జీటీలకు అవకాశం కల్పించాలి ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను బంజూరి చేయాలి
ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యురాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కె. మహిపాల్ రెడ్డి, అరికలవెంకటేశం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారురాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి, అరికెల వెంకటేశం యదాద్రి జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజలు స్వచ్ఛందంగా, భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- మద్యం, డబ్బుల ప్రలోభాలకు దూరంగా ఉండాలి :
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్
- జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఓటరు అవగాహన హోర్డింగ్ ఏర్పాటు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 7**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఓటరు అవగాహన హోర్డింగ్‌ను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ,ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని,అది ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.ప్రతి ఒక్క ఓటరు తమ




భవిష్యత్తును నిర్ణయించే ఈ హక్కును మద్యం, డబ్బులు, బహుమతులు వంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల సమయంలో కొందరు అసాంఘిక శక్తులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ప్రయత్నిస్తారని, అటువంటి వాటికి తావు ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని స్పష్టం చేశారు.ప్రతి ఓటరు తప్పకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటును వినియోగించుకోవాలని, అధిక ఓటింగ్ శాతం నమోదైతేనే మంచి పాలనకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నిరంతరంగా కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఫీ, తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఇలాంటి హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం తీసుకువస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం జమ్మికుంట పట్టణ ప్రజల్లో మంచి స్పందన పొందింది.

# అందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో మంత్రి దామోదర్ రాజనర్సింహ విస్తృత ప్రచారం







- –వార్డు ప్రజల వారీగా ముఖాముఖీ భేటీ
- –వార్డులలో సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి
- –సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టమన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాదిస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కోన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన వెల్లడించారు.ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ,వడ్డీ లేని రుణాలు, విద్యా, వైద్య రంగాల్లో పెను మార్పులు, ఉచిత బస్సు, గృహాలక్ష్మి .జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, ఏకీకృత పాఠశాల నిర్మాణం రేషన్ కార్డులు, ఉద్యోగాల నియామకాలు , నర్సింగ్ కాలేజీ , హాస్టల్ ల నిర్మాణం , కేజీబీవీ లు , మోడల్ స్కూల్ , స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ , అధునాతన ఆసుపత్రి నిర్మాణం , మహిళ పాలిటెక్నిక్ ఇలా అన్ని రంగాలలో అందోలు–జోగిపేటను అభివృద్ధి చేస్తున్నామన్నారు.
రాబోయే రోజుల్లో జోగిపేట లో పరిశ్రమల ఏర్పాటు కు కృషి చేసి మహిళలకు ఉపాధి , ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు . రాష్ట్రము లో ఎక్కడ చూసినా కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం కనిపిస్తుందన్నారు . మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాధిస్తుందని మంత్రి వెల్లడించారు . మున్సిపాలిటీలలో ఏ వార్డుకు వెళ్లిన ప్రజల నుంచి భారీ స్పందన ఉందని, వారి సమస్యలు, కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.
సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు ..
అందరికీ ఉచిత వైద్యం ఉండేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. జోగిపేట లోని ప్రాంతీయ ఆసుపత్రిలో మెరుగైన సేవలను అందించేలా కృషి సి చేస్తున్నామన్నారు . జోగిపేట పట్టణంలో ని 11, 12, 13, 15, 16, 18, 17, 14 వ వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృతంగా పాదయాత్రగా వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ..
ప్రచార కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , శేరి జగన్మోహన్ రెడ్డి , సురేందర్ గౌడ్ ,నావీజ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి . కృష్ణారెడ్డి , పార్టీ పరిశీలకులు కైలాష్ కుమార్ లు , పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు .